క్లుప్తంగా

బీజేపీ నాయకుల సమావేశం



భారతమాత చిత్రపటానికి నమస్కరిస్తున్న బీజేపీ నాయకులు

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి గజ్జల యోగానంద్ ఆదివారం బీజేపీ గెలుపు కోసం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకుడు ఏకాంత్‌గౌడ్, వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ కంటెస్టెంట్ అభ్యర్థి విద్యా కల్పన నాయకులు భానుయాదవ్, జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు గణేష్‌గౌడ్, కనకయ్య, తిరుపతి రెడ్డి, డివిజన్ సెక్రటరి జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



ఆల్విన్‌కాలనీ: కేర్ అండ్ క్యూర్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం పీజేఆర్‌నగర్ చౌరస్తాలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు బీపీ, షుగర్‌తో పాటు అన్ని జనరల్ పరీక్షలు ఉచితంగా చేశారు. అనంతరం అవసరమైన వారికి మందులను అందజేశారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, అనిల్‌రెడ్డి, షౌకత్‌అలీ మున్నా, జాన్, సీహెచ్. భాస్కర్, వైద్య సిబ్బంది సురేష్ బాబు, అఖిలేష్, కుమార్, జాహిద్, సుష్మ, మహేశ్వర్, శశికాంత్‌రెడ్డి, ఆస్మాబేగం తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పాదయాత్ర చేస్తున్నా

కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ



మైత్రినగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్

కూకట్‌పల్లి: ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు కూకట్‌పల్లి డివిజన్‌లో పాదయాత్ర చేస్తున్నానని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. అందులో భాగంగా ఆదివారం మైత్రీనగర్‌లో అన్ని విభాగాల అధికారులతో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. సాధ్యమైనంత త్వరంగా పనులు పూర్తి చేస్తాన్నారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్, ప్రభాకర్, జగ్గారావు, సత్యనారాయణ, నవీన్, సతీష్, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



భాగ్యనగర్‌కాలనీ: ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ ప్రేమ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మూసాపేటలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఓ గుర్తుతెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడిపోయి ఉన్నాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న కూకట్‌పల్లి పోలీసులు ఆ వ్యక్తిని గాంధీ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలి

అమీర్‌పేట: మణిపూర్‌లో జరుగుతున్న ఆకృత్యాలు, అత్యాచారులను అదుపు చేసి శాంతిని నెలకొల్పాలని క్రైస్తవులు ఆదివారం శాంతి ర్యాలీ నిర్వహించారు.జె క్ కాలనీలోని బాప్టిస్ట్ చర్చి నుంచి ప్రారంభమైన ర్యాలీ సనత్‌నగర్ పరిసర ప్రాంతాల్లో ఉన్న అన్ని చర్చిల మీదుగా ఎర్రగడ్డ సెయింట్ థెరిస్సా చర్చి వరకు సాగింది. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు మాట్లాడుతూ.. క్రైస్తవులు శాంతి కాముకులని, దేశ క్షేమం కోసం ప్రార్థించే వారన్నారు. మణిపూర్‌లో క్రైస్తవులు, పాస్టర్లను హింసించడం, మందిరాలు కూల్చడం అమానుషమని మహిళలను అవమానించడం మరింత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.

సెంటినరీ బ్యాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో..

రాంగోపాల్‌పేట్: మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు నిరసనగా సికింద్రాబాద్ సెంటినరీ బ్యాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో ఆదివారం శాంతి ర్యాలీని నిర్వహించారు. క్లాక్ టవర్ ప్రాంతంలోని చర్చి నుంచి మనోహర్ థియేటర్, మదర్ థెరిస్సా, సంగీత్ థియేటర్, సెయింట్ జాన్సన్ స్కూల్, వైఎంసీఏ మీదుగా చర్చి వరకు కొనసాగింది. పాస్టర్ పురుషోత్తం, చార్లెస్ థియేడర్, సత్యరంజన్ పాల్గొన్నారు.

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ. జయశంకర్ సార్‌కు నివాళి



జయశంకర్‌నగర్‌కాలనీలో జయశంకర్ సారు విగ్రహానికి నివాళులర్పిస్తున్న అసోసియేషన్ సభ్యులు



నివాళులర్పిస్తున్న భరత్‌నగర్‌కాలనీ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు

తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఆదివారం కూకట్‌పల్లి జోన్ పరిధిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు జయశంకర్ సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రాష్ట్ర సాధన కోసం ఆయన ప్రాణాలను ఫణంగా పెట్టి జావితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్ సారు అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ జయశంకర్ అడుగుజాడల్లో నడవాలని కోరారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం



మూసాపేట జయశంకర్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న వెంగళరావు, విగ్రహ దాత నర్సింగ్‌రావు



పాపిరెడ్డినగర్‌లో నివాళులర్పిస్తున్న ఊట్ల చంద్రారెడ్డి, తదితరులు



యల్లమ్మబండలో నివాళులర్పిస్తున్న ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు

ప్రతిభకు నజరానా

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- ఆల్వివ్ మిఠాయి అకడమిక్ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానోత్సవం
- విద్యార్థులకు రూ.లక్ష అందజేసిన ఆలివ్ మిఠాయి అధినేత దొరరాజు



టెన్త్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.లక్ష చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, ఆలివ్ మిఠాయి అధినేత దొరరాజు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్స్‌లో ఆల్వివ్ మిఠాయి అకడమిక్ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల సన్మానం కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదో తరగతిలో 10కి 10 సాధించిన ఇద్దరు విద్యార్థులకు రూ.లక్ష చొప్పున నజరానాను ఎమ్మెల్యే కృష్ణారావు ఆలివ్ మిఠాయి అధినేత దొర రాజుల చేతుల మీదుగా అందజేశారు.

◆ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదికి పది సాధించిన ఇద్దరు విద్యార్థులకు రూ.లక్ష చొప్పున ఇవ్వడం అభినందించదగ్గ విషయమన్నారు. కూకట్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవాలన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలకు ఎక్కడా కొరత రాకుండా చూస్తున్నామన్నారు. దాదాపు రూ.వెయ్యి కోట్ల విలువ చేసే భూములను కూకట్‌పల్లి నియోజకవర్గంలో పాఠశాలలకు అందించామని తెలిపారు.

◆ విద్యతోనే ఏదైనా సాధించగలమని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని అన్నారు. విద్యార్థులు కూడా భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని కష్టపడి చదివి అత్యున్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, ఎంఈఓ ఆంజనేయులు, కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, పగుడాల శిరీష బాబూరావు, పండాల సతీష్‌గౌడ్, సబిహా బేగం, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.





కూకట్‌పల్లి ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్స్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, హాజరైన తల్లిదండ్రులు, విద్యార్థులు

నేటి నుంచి బాలానగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే పాదయాత్ర

బాలనగర్: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేపట్టిన పాదయాత్ర సోమవారం ఉదయం 8గంటలకు బాలానగర్ డివిజన్‌లో ఫిరోజ్‌గూడ నుంచి ప్రారంభం కానుంది. ఓల్డ్‌బోయిన్‌పల్లిలో పాదయాత్ర పూర్తి చేసుకొని సోమవారం నుంచి బాలానగర్‌లో పాదయాత్ర ప్రారంభించనున్నారు. పాదయాత్ర సందర్భంగా కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనేందుకు సమాయత్తమవుతున్నారు. వాణి సొసైటీ, ఫిరోజ్‌గూడ, శివాలయం వీధి, మసీదు గల్లీ, వై. డబ్ల్యూ వెనుక, పూల్‌బాగ్ కాలనీ, సత్తిరెడ్డి కాలనీ, హరిజన బస్తీ, అనంతమ్మగూడ, వరలక్ష్మి వీధుల్లో పాదయాత్ర కొనసాగనుంది.

విద్యుత్ సమస్య పరిష్కారానికి సొంత నిధులు

బాలానగర్: ప్రజా సమస్యల పరిష్కారానికై సొంత నిధులు రూ.2లక్షలు సహాయం చేయటం తన కర్తవ్యంగా భావిస్తున్నానని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని ఇందిరాగాంధీపురం కాలనీవాసుల 11 కేవీ విద్యుత్ వైర్ల మరమ్మతుల పనులకు ఆయన నిధులు అందజేశారు. వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌కు కాలనీవాసులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సయ్యద్ ఇమ్రాన్, జగన్‌గౌడ్, సలీమ్‌ఖాన్, అన్వర్, షౌకత్, నాయకులు సంతోష్, శివరామ్, సురేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ వైర్ల మరమ్మతు పనులకు డబ్బులు అందజేస్తున్న కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్

హైటెక్‌సిటీ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కూకట్‌పల్లి: అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ వ్యాప్తంగా 508 రైల్వేస్టేషన్‌లో అభివృద్ధి పనులకు వర్చువల్‌గా ఆదివారం శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా హైటెక్‌సిటీ రైల్వేస్టేషన్ మౌలిక సదుపాయాల పునరాభివృద్ధికి చేపట్టిన పనుల శంకుస్థాపన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కూన శ్రీశైలంగౌడ్, లక్ష్మీనారాయణ, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి, రైల్వే అధికారులు, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.



శంకుస్థాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్, పన్నాల హరీష్‌రెడ్డి

దోమల నివారణపై అవగాహన సదస్సు

కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ: మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం 10గంటలు 10నిమిషాలకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, ఎంటమాలజీ అధికారులు పీజేఆర్‌నగర్‌లో దోమల నివారణ అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలన్నారు. ఎంటమాలజీ సిబ్బందికి సహకరించి వారిచ్చే సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎంటమాలజీ సూపర్‌వైజర్ డి.నరసింహులు, నాయకులు సమ్మారెడ్డి, అనిల్‌రెడ్డి, నాగేశ్వరావు, భిక్షపతి, సాయిగౌడ్, భాగ్యరాజ్, మధు, మధులత, దేవి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు

ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి



అవగాహన కల్పిస్తూ వైద్య సేవలందిస్తున్న వైద్యులు

రాయదుర్గం: ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కాంటినెంటల్ ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ గురు ఎన్ రెడ్డి సూచించారు. నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతంలోని కాంటినెంటల్ ఆస్పత్రిలో ఎస్‌బీఐ విశ్రాంత అధికారులు, ఉద్యోగులకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం వారికి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్లు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అందరూ ప్రతినిత్యం వాకింగ్, యోగా, ధ్యానం వంటి కూడా చేయడం చాలా అవసరమన్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక వ్యాధులు సంక్రమిస్తూ ఉన్నాయని, వాటి పట్ల అవగాహన కలిగి జాగ్రత్తలు తీసుకోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా 500 మంది ఎస్‌బీఐ విశ్రాంత ఉద్యోగులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలను అందించారు. ముఖ్యంగా ఎండోక్రైనాలజీ, ఆర్థోపెడిక్స్, కార్డియాలజీ, గ్యాస్ట్రోఎంట్రాలోజీ, న్యూరాలోజీ, గైనకాలజీ, పల్మనాలోజీ, ఇంటర్నల్ మెడిసిన్, ఫిజియోథెరపీ వంటి నిపుణులతో వైద్య సేవలను అందించడంతోపాటు అవగాహన కల్పించారు. కాంటినెంటల్ ఆస్పత్రి వైద్యాధికారులు, వైద్య బృందం, కెవిఆర్‌ప్రసాద్, ఎస్‌బీఐ డిప్యూటీ మేనేజర్ కెఆర్‌ఎస్ శ్యామ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చదువుకు ఆర్థిక ఇబ్బందులు అడ్డు కాకూడదు

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సనత్‌నగర్: ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరూ చదువులను మధ్యలో ఆపొద్దని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సనత్‌నగర్‌లోని సంకేత్ సోషల్ అవేర్‌నెస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చెక్కులను ఆదివారం మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా ఆర్థిక సహాయం అందించిన సంకేత్ నిర్వాహకులను మంత్రి అభినందించారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలు మరింతగా విస్తరించాలని, అందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. సంకేత్ ఆర్గనైజేషన్ కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు వ్యక్తిగతంగా రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తానని ఈ సందర్భంగా మంత్రి ప్రకటించారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు మనబస్తీ–మనబడి కార్యక్రమం కింద ప్రభుత్వం రూ.7,200 కోట్ల వ్యయంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఫర్నీచర్, మంచినీరు, విద్యుత్, టాయిలెట్స్ సౌకర్యాలను కల్పిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ వైద్య సేవలనూ మరింత చేరువ చేసేందుకు ఎర్రగడ్డలో నూతనంగా వెయ్యి పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను నిర్మిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కొలను బాల్‌రెడ్డి, సంకేత్ సంస్థ అధ్యక్షుడు మురళి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

మోతీనగర్: కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాల్సిన అవసరం ఉందని టీపీసీసీ సభ్యుడు గొట్టిముక్కల వెంగళరావు పేర్కొన్నారు. ఆదివారం అల్లాపూర్ డివిజన్‌లోని సర్దార్‌నగర్ రాజీవ్‌గాంధీకి చెందిన పలువురు బీఆర్‌ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేశారు. ఈ సందర్భంగా వెంగళరావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపు కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగుతోందని విమర్శించారు. ప్రభుత్వం చట్ట వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్, హైదర్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో గొట్టిముక్కల వెంగళరావు తదితరులు

ఓఎస్‌డీ శ్రీధర్ సేవలు మరువలేనివి

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ క్యాంపస్ ఇంజనీరింగ్ కాలేజీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ఎనర్జీ సెక్రటరీకి ఓఎస్‌డీగా పని చేస్తున్న దివంగత ఇంజనీర్ టి.శ్రీధర్ సంతాప సభ పూర్వవిద్యార్థుల సంఘం (అలూమ్ని) ఆధ్వర్యంలో జరి గింది. ఈ కార్యక్రమానికి వీసీ ప్రొ.రవీందర్, రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ హాజరై శ్రీధర్ చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం నుంచి 1986లో బీఈ పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నత పదవిలో కొనసాగడం ఓయూకు గర్వకారణమన్నా రు. పూర్వ విద్యార్థిగా శ్రీధర్ ఇంజనీరింగ్ కాలేజీకి ఎంతో చేశారని ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరామ్ వెంకటేష్ కొనియాడారు. అలూమ్ని అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ విజయ్‌కుమార్, సెక్రటరి డాక్ట ర్ వెంకట్‌రామయ్య, వైస్ ప్రిన్సిపల్ ప్రొ.చంద్రశేఖర్, యూజీసీ డీన్ ప్రొ.మల్లేశం, ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొ.మంగు పాల్గొన్నారు.

దుర్గం చెరువు వద్ద జాతీయ వాస్కులర్ డే

మాదాపూర్: ఫోన్‌లు, కంప్యూటర్‌లతో జీవన విధానమే మారిపోయిందని ఎమ్మెల్సీ సురభి వాణీదేవి పేర్కొన్నారు. మాదాపూర్‌లోని దుర్గం చెరువు వద్ద వాస్కులర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జాతీయ వాస్కులర్ డేను పురస్కరించుకుని శస్త్రచికిత్స రహిత ఇండియా థీమ్‌తో ఆదివారం వాకథాన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వాణీదేవి మాట్లాడుతూ.. రోగం లేని సమాజం కోరుకుందామన్నారు. గతంలో రెండు కిలోమీటర్లు దూరం ఉన్నా నడిచివెళ్లే వారని.. ఇప్పటి పిల్లల్లో ఆ పరిస్థితి లేదన్నారు. ఏసీపీ కేఎస్ రావు మాట్లాడుతూ.. వాస్కులర్ సొసైటీ ఆఫ్ ఇండియా చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమన్నారు. వాస్కులర్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ పీసీ గుప్తా, చీఫ్ ఆర్గనైజర్ వాస్కులర్ సర్జన్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జాతీయ వాస్కులర్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేంద్రనాథ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణీదేవి

ఆకట్టుకున్న సకల కళా సంగమం

సాక్షి, సిటీబ్యూరో: విభిన్న రకాల కళల సమ్మేళనంగా జరిగిన దేవర్స్ స్టే క్యూరియస్ నగరవాసుల్ని ఆకట్టుకుంది. మాదాపూర్‌లోని శిల్పాహిల్స్‌లో ఉన్న గ్యాలరీ 78లో జరుగుతున్న ఈ ఈవెంట్ ముగిసింది. విభిన్న రకాల కళలను ఒకే వేదికపైకి తీసుకువచ్చేలా సాగుతున్న ఈ వైవిధ్యభరిత సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఫ్యాషన్, సంప్రదాయ నృత్యం, సంగీతాలను గుదిగుచ్చి ప్రదర్శించారు.. సంగీతజ్ఞుడు, ఎలక్ట్రానిక్ సంగీత విద్వాంసుడు మూర్తోవిక్ అలియాస్ శ్రీరామ మూర్తి భరతనాట్యం నర్తకి అనహిత చలిహా, కర్ణాటక గాయని గోపికా జైరామ్, దృశ్యకళాకారుడు అనిరుద్ధ్ మెహతా సంగీత సాంకేతిక నిపుణుడు మైల్స్ తదితరులు తమదైన శైలి కళారూపాలను ఈ వేదికపై ఆవిష్కరించారు. డిజైనర్ కావ్య పొట్లూరి 'ది ఫ్యూచరిస్టిక్ బ్రైడ్' ఫ్యాషన్ ప్రియుల్ని ఆకట్టుకుంది. సినీ నిర్మాత నాగ్ అశ్విన్ ఈ కార్యక్రమానికి హాజరై ఆహుతలతో సంభాషించారు. ఈ ఈవెంట్ తొలుత జూలై 15న ముంబై జరిగిందని హైదరాబాద్ తర్వాత దేశవ్యాప్తంగా మరిన్ని నగరాల్లో దీన్ని ఏర్పాటు చేయనున్నట్టు నిర్వాహక సంస్థ దేవర్స్ ప్రతినిధులు తెలిపారు.



అమరవీరుల స్ఫూర్తితో ప్రజల పక్షాన పోరాడతాం

మియాపూర్: అమరవీరుల స్ఫూర్తితో ప్రజల పక్షాన ఉండి పోరాడదామని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వనం సుధాకర్ పేర్కొన్నారు. ఎంఏనగర్‌లోని ఎంసీపీఐయూ కార్యాలయంలో డివిజన్ స్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా గాయకుడు గద్దర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మియాపూర్ డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ కార్యదర్శిగా ఇస్లావత్ దశరథ్ నాయక్, సహాయ కార్యదర్శిగా పల్లె మురళి, కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొన్నారు.

గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలి

రాంగోపాల్‌పేట్: గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించడంతో పాటు గో ఆధారిత ఉత్పత్తులను వినియోగించేలా ప్రజలను చైతన్య పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీదత్త పీఠాధిపతి విజయానంద తీర్థ స్వామి అన్నారు. గోవును రక్షించండి-భూమిని కాపాడండి అనే నినాదంతో అఖిల భారత గో సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలకిషన్ గురుస్వామి హైదరాబాద్ నుంచి తిరుపతి మీదుగా అరుణాచలం వరకు చేపట్టిన మహాపాదయాత్ర ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి దేవాలయం వద్ద ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. గోవుల గురించి రైతులకు తెలుసని ప్రజలకు కూడా మరింత తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు కూడా గో ఆధారిత వ్యవసాయం చేసినపుడు అందరి ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. ఇలాంటి మహోత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం పట్ల ఆయన అభినందించారు. బాలకిషన్ గురుస్వామి మాట్లాడుతూ.. భూమి బాగుండాలంటే గోవు బాగుండాలని, భూమిపై ఎక్కడ 10 అడుగుల మేరకు సూక్ష్మపోషకాలు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గోవును రక్షించుకునేందుకు ఈ పాదయాత్ర చేస్తున్నానని 18 ప్రాంతాల్లో గోవుకు సంబంధించిన అవగాహన సదస్సులు, సేంద్రీయ వ్యవసాయంపై సదస్సులు ఉంటాయన్నారు.